గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల : వెలిమినేడులో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల, మార్చి 10 : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు, పేరెపల్లి, తాళ్లవెల్లంల, నేరడ గ్రామాల్లో ఆదివారం ఆయన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఎన్నికల హామీలకు కట్టుబడి వాటిని అమలు చేస్తుందని అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్లను అమలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్న ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ దుబ్బ పద్మాకుమార స్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మీనర్సింహ, అంతటి వెంకటేశం, జనగాం రవీందర్, దేశబోయిన సరస్వతి, నమ్ముల విజయ్, కొంపెల్లి వెంకట్‌రెడ్డి,పాల్గొన్నారు.

భవానీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం

రామలింగేశ్వర సామి రథాన్ని లాగుతున్న భక్తులు

మర్రిగూడ,మార్చి 10 : మండలకేంద్రంలో కొనసాగుతున్న భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవాన్ని ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.స్వామి వారి రథాన్ని లాగేందుకు గ్రామ పెద్దలు,యువకులు పోటీపడ్డారు. సతీ సమేతంగా రథంపై కొలువుదీరిన పార్వతీపరమేశ్వరులకు భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు ముఖ ద్వార నిర్మాణానికి రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు.మాజీ సర్పంచ్ మాస నీలిమాచంద్రశేఖర్, కర్నాటి రామయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, బచ్చు రామకృష్ణ, రాపోలు యాదగిరి, చెర్కు శ్రీరామ్ గౌడ్, వీరమల్ల లోకేశ్, కొల్కులపల్లి యాదయ్య,పగడాల రఘు, ఆలయ ప్రధానార్చకులు లోక వెంకటేశ్ శర్మ, సాయినాథ్ శర్మ పాల్గొన్నారు.

మునుగోడు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మునుగోడు, మార్చి 10 : వారంతా చిన్ననాటి స్నేహితులు..ఒకేచోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంతమంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్ విద్యార్థులు 27 యేండ్ల తరువాత మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు నారాయణ రెడ్డి,వెంకట్‌రెడ్డి, నళినిరంజన్‌రావు, జోగయ్య,అచ్యుత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రూతమ్మ, అరుణలను శాలువా, మెమోంటోలతో పూర్వవిద్యార్థులు సన్మానించారు. 100మంది పూర్వవిద్యార్థులు ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది.

పూర్వ విద్యార్థులే ఆపద్బాంధవులయ్యారు

మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వవిద్యార్థులు

మునుగోడు, మార్చి10 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్‌లో పదో తరగతి వరకు తమతో కలిసి చదువుకున్న కొందరు విద్యార్థులు చనిపోయారు. ఆయా కుటుంబాల ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న స్నేహితులు, విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులు తమ వంతుగా సాయం చేయాలని ముందుకు వచ్చి రూ.లక్ష పొగు చేసి 9 మంది బాధితుల కుటుంబాలకు మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆవరణంలో అందజేశారు. కార్యక్రమంలో నల్లగొండ అంజి, నేరటి మల్లేశ్‌యాదవ్, పోలగోని భాస్కర్‌గౌడ్, పందుల రాజేశ్, పందుల రాజు, గుంటుక శాంతికుమార్, భీమనపల్లి స్వామి, జిట్టగోని శంకర్, జిట్టగోని నరేశ్, వట్టికోటి వెంకన్న, జీడిమడ్ల రమేశ్,పందుల నరేందర్, తీగల శంకర్ పాల్గొన్నారు.

ఫ్లవర్ డెకరేషన్ కార్యవర్గం

చిట్యాల, మార్చి 10 : చిట్యాల మున్సిపాలిటీ ఫ్లవర్ డెకరేషన్ యూనియన్ కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక బాలనర్సింహ స్వామి ఆలయం వద్ద జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలేపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా చిన్నపాక నాగరాజు, కోశాధికారిగా ఎండీ వహీద్, గౌరవ అధ్యక్షులుగా ఎండీ ఇలియాస్, ఎస్‌కే ముబీన్, శివకుమార్, ఎస్‌కే ఫరీద్‌లను ఎన్నుకున్నారు. ఫ్లవర్ డెకరేషన్ రంగంలో పనిచేస్తున్న వారి సమస్యల పరిష్కారం, సమైక్యత కోసం యూనియన్‌ను ఏర్పాటు చేసి ఇటీవల రిజిస్ట్రేషన్ చేసినట్లు అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపాడు.

తరగతి గదిలోనే సమాజ నిర్మాణం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

ఎర్రబెల్లి జడ్పీ పాఠశాల విశిష్టతను తెలిపే అక్షర ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఎం.సీ.కోటిరెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నిడమనూరు, మార్చి 10 : తరగతి గదిలోనే సమాజ నిర్మాణం ప్రారంభమవుతుందని, విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్‌కు బాటలు వేసిన పాఠశాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎం.సీ.కోటిరెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రబెల్లి లో పాఠశాల స్థల, అభివృద్ధి దాతలు మేరెడ్డి రామకృష్ణారెడ్డి, గార్లపాటి రంగారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల విశిష్టతను తెలిపే అక్షర ప్రత్యేక సంచికను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1954 లో నిజాం ప్రభుత్వం విలీనం అనంతరం ఎర్రబెల్లి పరిసర గ్రామాల్లో విద్యావ్యవస్థకతను గుర్తించి పాఠశాల, వసతి గృహాన్ని ఏర్పాటు చేయగా మేరెడ్డి రామకృష్ణారెడ్డి ఐదెకరాల స్థలాన్ని విరాళంగా అందజేయడం చారిత్రాత్మకమన్నారు. పేద వర్గాల అభ్యున్నతి కోసం విద్యాబుద్ధుల నేర్పించాలన్న సంకల్పంతో సహకరించడం చారిత్రాత్మకమన్నారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ నందికొండ రామేశ్వరీమట్టారెడ్డి, ఎంపీటీసీ మొల్క సుగుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, పూర్వ ప్రధానోపాధ్యాయుడు రామారావు, దాతల కుటుంబీకులు మేరెడ్డి వెంకట కృష్ణారెడ్డి, జ్యోతి, వనజ, నిర్మల, గార్లపాటి సుధాకర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు జూలకంటి అశోక్‌రెడ్డి, సురుగురు శ్రీనివాస్ రెడ్డి, నందికొండ మట్టారెడ్డి, మీసాల శ్రీనివాస్ తదితరులున్నారు.

సావిత్రీబాయిపూలేకు ఘన నివాళి

మిర్యాలగూడ : సావిత్రీబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ జేఏసీ నాయకులు

నల్లగొండలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ రూరల్, మార్చి 10: భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి సావిత్రీబాయి పూలే వర్ధంతిని ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. నల్లగొండలో బీసీ సంక్షేమ సంఘం, ఉద్యోగ ,మహిళ సంఘాల అధ్వర్యంలో బీసీ మండల్ విగ్రహం వద్ద, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గడియారం సెంటర్‌లో సావిత్రీ బాయి పూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీసీ సంఘం నాయకులు చక్రహరి రామారాజు, దుడుకు లక్ష్మీనారాయణ, సింగం లక్ష్మీ నారాయణ, బోనగిరి దేవేందర్, కాసోజు విశ్వనాథం, నకిరేకంటి కాశయ్య గౌడ్, కృష్ణయ్య, బొమ్మరబోయిన కేశవులు, పోగాకు నాగరాజు, చెరుకు మల్లి కార్జున్, కోటేశ్ పాల్గొన్నారు.

దేవరకొండలో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

- మిర్యాలగూడ : మిర్యాలగూడలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, అన్ని కుల సంఘాల నాయకులు సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకుడు మారం శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘం నాయకుడు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ స్త్రీ విద్య, స్త్రీ అభ్యున్నతికి సావిత్రీబాయి పూలే చేసిన కృషి ఎనలేనిదన్నారు. అలాగే జ్యోతిరావు పూలే భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి నీటి వసతి, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన అధికారులను కోరారు. కార్యక్రమంలో జయరాజు, సర్నాల వెంకన్న, చేగొండి మురళీయాదవ్, బంటు కవిత, నల్లగంతుల నాగభూషణం, సుదర్శన్ రెడ్డి, ఆంగోతు కురువా పాల్గొన్నారు.

- చందంపేట(దేవరకొండ): దేవరకొండ పట్టణంలోని ఐబీ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె దేశానికి చేసిన సేవలు కొనియడారు.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, కంబాలపల్లి వెంకటయ్య, చొల్లేటి భాస్కరాచారి, అంకం చంద్రమౌళి, రమావత్ రమేశ్‌నాయక్, ఇరగదిండ్ల కృష్ణ, రాచమళ్ల నాగయ్య, ఎర్ర ఆంజనేయులు, పున్న శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీను పాల్గొన్నారు.

రేపు కట్టంగూర్ పశువుల సంత వేలం

కట్టంగూర్, మార్చి 10 : 2024-25 ఆర్థిక సంవత్సరానికి కట్టంగూర్ పశువుల సంత, తైబజారు వేలం మంగళవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు తాసీల్దార్‌తో ధృవీకరించిన రూ.5 లక్షల సాల్వేన్సీ సర్టిఫికెట్‌తో పాటు పశువుల సంతకు రూ.2 లక్షలు, తైబజారుకు రూ.లక్ష చొప్పున డీడీ తీసి 12న ఉదయం 10 గంటల లోపు పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

'కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి'

చిట్యాల, మార్చి 10 : ఐఎన్‌టీయూసీ తరుపున కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాలకు చెందిన ఎండీ సయ్యద్ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నిక కావడంతో ఆ నియామక పత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే వీరేశం సయ్యద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యక్షంగా సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ పరోక్షంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి కృషి చేయాలని, ప్రభుత్వం కార్మికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.

మండలాభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి

కొండమల్లేపల్లి, మార్చి 10 : మండలాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి రాష్ట్ర రోడ్డు, భవనాల, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రి మండలకేంద్రంలో కొద్ది సేపు ఆగారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గ్రామాల్లో బీటీ రోడ్లు, మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి విన్నవించారు. ఆయన వెంట ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఊట్కూరి వేమన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, మార్చి 10: కొత్తగా నిర్మిస్తున్న ఇంటికి నీళ్లు కొడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగిలి షాక్ గురై వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శివరాత్రి సత్యనారాయణ(58) ఇంటికి నీళ్లు కొడుతుండగా వైరు తగిలి షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మునుగోడు ఇన్‌చార్జిగా ఆశోక్

మునుగోడు, మార్చి10 : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జీగా మండల కేంద్రానికి చెందిన పందుల ఆశోక్‌ను స్థానిక జగ్జీవన్‌రావ్ భవనంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆశోక్ మాట్లాడుతూ తనఎన్నిక సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

స్పోర్ట్స్ కిట్లను యువత సద్వినియోగం చేసుకోవాలి

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్

మర్రిగూడ, మార్చి 10 : యువత స్పోర్ట్స్ కిట్‌లను సద్వినియోగం చేసుకొని క్రీడా పోటీల్లో రాణించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో సమకూర్చిన క్రికెట్, వాలీబాల్,బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్‌బోర్డు, టెన్నికాయిట్ స్పోర్ట్స్ కిట్లను ఆదివారం మండలంలోని యరగండ్లపల్లిలో యువతకు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మెరుగు మురళి, ముండ్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

యువతకు స్పోర్ట్స్ కిట్‌లను అందిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్

పేరూరు మల్లికార్జున స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం

వైభవంగా శివపార్వతుల కల్యాణం

హాలియా, మార్చి 9 : మండలంలోని పేరూరు గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణం తిలకించేందుకు చుట్టూ 50 గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. కల్యాణం అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అలయ నిర్వాహకులు బొడిగ మల్లయ్య స్వామి, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్

మర్రిగూడ,మార్చి 10 :మండలంలోని యరగండ్లపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ ఆలయ నిర్మాణానికి ఆదివారం తన వంతు సహకారంగా కమిటీ సభ్యులకు 25 వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దం శ్రీనివాస్ గౌడ్,మాజీ వార్డు సభ్యుడు ముఖం దర్శన్ గౌడ్, పొలగోని రాజేశ్, రమేశ్‌గౌడ్, చామకూర ముత్తు, గణేశ్, అయోధ్య,శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు రూ. 12వేలు ఇవ్వాలి

సభ్యత్వాలు అందజేస్తున్న అయిలయ్య

చిట్యాల, మార్చి 10 : ఎన్నికల హామీల మేరకు వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మండలంలోని నేరడ గ్రామంలో ప్రజా సంఘాల సభ్యత్వ నమోదును ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కరువు కారణంగా పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారాన్ని అందజేయాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీలో 200 రోజులు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, నాయకులు జిట్ట నగేశ్,జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహ, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేశ్, సంకోజు నర్సింహచారి, కల్లూరి క్షత్రయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న నరసింహాచార్యులు

నరసింహాచార్యులకు ఆధ్యాత్మిక వైదిక శిరోమణి రత్న అవార్డు

నార్కట్‌పల్లి, మార్చి 10 : మండలంలోని మాండ్ర గ్రామానికి ఉత్తరపల్లి నరసింహాచార్యులకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారు ఆదివారం జ్యోతిష్యరత్న, ఆధ్యాత్మిక వైదిక శిరోమణి రత్న అవార్డు ప్రదానం చేసింది. ఆయనకు అవార్డు రావడం పట్ల గ్రామస్తులు హర్షం తెలిపారు.

విద్యార్థినులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

- కలెక్టర్ దాసరి హరిచందన

మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ రూరల్, మార్చి 10 : విద్యార్థినులు జీవితంలో ఒక పెద్ద లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ దాసరి హరిచందన పిలుపునిచ్చారు. నల్లగొండ పట్టణంలోని గంధంవారిగూడెంలో గల సాంఘిక సంక్షేమ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఆదివారం పదోతరగతి, ఇంటర్మీయట్ విద్యార్థినులకు ఏర్పాటు చేసిన ప్రేరణ తరగతులకు ఎస్పీ చందనా దీప్తి, డీజీపీ రవి గుప్తా భార్య అంజలి గుప్తాతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. జీవితంలో అనుకున్నది సాధించాలంటే పట్టుదల, క్రమశిక్షణ అవసరం అన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ రీజినల్ కో-ఆర్డినేటర్ హెచ్.అరుణకుమారి, ప్రిన్సిపల్ డాక్టర్ లలిత కుమారి, తాసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

కొండమల్లేపల్లిలో డివైడర్‌పైకి ఎక్కిన లారీ

కొండమల్లేపల్లి, మార్చి 10 : మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులోలారీ ఆదివారం అదుపు తప్పి జాతీయ రహదారి డివైడర్ ఎక్కింది. కర్ణాటక రాష్ట్రం నుంచి పంచదార లోడ్‌తో ఒడిశా రాష్ట్రంలోని కటక్‌కు వెళ్తున్నది. ఈ క్రమంలో మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల తాసీల్దార్ కార్యాలయం సమీపంలో లారీ డ్రైవర్ పిచ్చయ్య నిద్రమత్తులో డివైడర్‌ఎక్కించి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఆ సమయంలో విద్యుత్ సరఫరా కాకపోవడంతో ప్రమాదంలో త్రుటిలో తప్పింది. ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో పాటు విద్యుత్ స్తంభం కూలిపోయింది. లారీ డ్రైవర్, క్లీనర్‌కు ఎలాంటి ప్రమాదం జరుగలేదు.

నేటి నుంచి అష్టబంధన మహాలయ సంప్రోక్షణ

హాలియా, మార్చి 10: హాలియాలో సీతారామాంజనేయస్వామి ఆలయంలో సోమవారం నుంచి మూడ్రోజుల పాటు అష్టబంధన మహాలయ సంప్రోక్షణ నిర్వహించనున్నట్లు అలయ కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయం ప్రారంభించి 12 యేండ్లు పూర్తయిన నేపథ్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నటు ఆలయ కమిటీ తెలిపింది. సోమవారం ఉదయం మామిడి తోరణం, విశ్వక్షేన పూజ, పుణ్యావాచనం,అఖండ దీపారాధన,అంకురార్ఛణ, ఈ నెల 12న ద్వారాతోరణ పూజ, కళారోహణం,హోమాలు, పూర్ణాహుతి, చతుర్‌వేద పారాయణం,13న తిరు కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు వెంటాచార్యులు తెలిపారు.

అపూర్వ సమ్మేళనం

రామగిరి, మార్చి 10: కనగల్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర విద్యామందిర్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించారు. విశ్రాంత ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, ట్రస్మా రాష్ట్ర సలహాదారులు కొలనుపాక రవికుమార్, ఎస్ఐ బి.రామకృష్ణ, పాఠశాల కరస్పాండెంట్ బి.వెంకన్నతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 1992-93 నుంచి 2020-21 బ్యాచ్ వరకు విద్య పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంతో ఆడిపాడారు.

అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వెంకన్నతో పాటు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఆర్మీ జవాన్ బెల్లి జనార్దన్ యాదవ్, పాఠశాల ఇన్‌చార్జి బొడ్డుపల్లి రజిత, బచ్చగోని కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు లక్ష్మి, జ్యోతి, ధనలక్ష్మి, అంజుమ్, ఛందిని, భార్గవ్‌తోపాటు పూర్వ విద్యార్థుల అసోసియేషన్ బాధ్యులు, ఎంజీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ నీలకంఠం శేఖర్, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయసమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆర్థిక సాయం అందిస్తున్న సభ్యులు

లిటిల్ సోల్జర్స్ ఆర్థికసాయం

నకిరేకల్, మార్చి 10 : శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చింత నర్సయ్య తాటిచెట్టుపై నుంచి తీవ్ర గాయాలయ్యాయి. అదే గ్రామానికి చెందిన పిట్టల యాదయ్య లివర్, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం గ్రామానికి వెళ్లి వారిని పరామర్శించి చెరో రూ.10వేలు అందజేశారు కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేశ్, శేషగిరి, కృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్, నాగాచారి, విలేందర్, నరేశ్, హరి ప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327966

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-AI

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలపూడి : 9182777630 | భువనగిరి : 9182